

# దాతృత్వం చాటుకున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

- వరద బాధితుల కోసం నెల వేతనం విరాళం...

2

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
గురువారం 05 సెప్టెంబర్ 2024
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



# గడిచిన వంద ఏళ్ళల్లో ఇవే భారీ వరదలు

- వేలాది కుటుంబాలు వీటివల్ల నిరాశ్రయులయ్యారు
- ప్రతీ కుటుంబాన్ని ఆదుకుంటాం
- కూసుమంచి మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- బాధిత కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

గడిచిన వంద యేళ్ళల్లో రాష్ట్రంలో ప్రస్తుతం కురిసిన వర్షాలకే భారీ వరదలు వచ్చాయని, వీటి ద్వారా వేలాది కుటుంబాలు నిరాశ్రులయ్యాయని తెలంగాణ రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసుమంచి మండలం తుమ్మల తాండ, పాలేరు, నాను తాండ, నర్సింహులగూడెం గ్రామాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి నష్టాన్ని పరిశీలించారు. బాధిత కుటుంబాలను మంత్రి ఓదార్చారు. దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులను పరిశీలించారు. దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి, అధికారులను చర్యలకై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... భారీ వర్షాలు, వరదల కారణంగా తెలంగాణాలోని పలు జిల్లాలు అతలాకుతలం అయ్యాయన్నారు. వాగులు, వంకలు పొర్లి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని, వేలాదిమంది కట్టుబట్టలతో మిగిలారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. సుమారు 5438 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా ఉందని, రూ. 2 వేల కోట్ల తక్షణ సహాయం అందించాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసిందని మంత్రి అన్నారు. తడిసిన ధాన్యం కనీస మద్దతు ధరకు కొంటామని, తడిసిన బియ్యం తీసుకొని సన్న బియ్యం ఇస్తామని ఆయన మిగతా 2లో..

# సెల్యూట్ సుభాన్ భాయ్...



**వనం నాగయ్య, కెరటం న్యూస్:** ఖమ్మంలో సుభాన్ అనే పేరు మారి మోగిపోతుంది... ఇప్పుడు ఈ వ్యక్తి పేరే అన్నిచోట్లా వినబడుతుంది.. ఖమ్మంలో ప్రకాష్ నగర్ బ్రిడ్జి మీద వరదల్లో చిక్కుకున్న 9 మందిని ఒక్కడే వెళ్ళి కాపాడిన సుభాన్ నువ్వే ఇప్పుడు రియల్ హీరో.. అధికారులు, మిగతా 2లో..

# వరదబాధితులకు అండగా... బీజేపీ నేత తాండ్ర

- వరద ముంపు ప్రాంతాల్లో భోజనాలు దుప్పట్లు పంపిణీ

4



# యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టండి

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** వరదల నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఉన్నతాధికారుల సమీక్ష సమావేశం లో స్పష్టం చేశారు. బుధవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ పునరుద్ధరణ క్రమంలో మిగతా 2లో..



# గడిచిన వంద ఏళ్ళల్లో
# ఇవే భారీ వరదలు



(మొదటి పేజీ తరువాయి..)

తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయిలో ఇంటింటికి తిరిగి జరిగిన నష్టంపై నివేదిక సిద్ధం చేయాలన్నారు. పంట నష్టంపై క్షేత్ర పరిశీలన చేయాలన్నారు. నష్టపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా పరిహారం అందుతుందని, కష్ట కాలంలో ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి అన్నారు. నర్సింహులగూడెంలో బాధితులకు మంత్రి బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఇరిగేషన్ ఇఇ వెంకటేశ్వర రావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టండి

(మొదటి పేజీ తరువాయి..)

అధికారులు, సిబ్బంది ఏ సమస్య వచ్చినా డిస్కాంట్ సీఎండీల దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. భారీ వర్షాల నేపథ్యంలో సాహసోపేతంగా సిబ్బంది పనిచేసి గతంలో ఎన్నడూ లేని రీతిలో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు శరవేగంగా చేపట్టారని అభినందించారు. విద్యుత్ పునరుద్ధరణ సమయంలో క్షేత్రస్థాయిలోని సిబ్బంది భద్రత చర్యలు తీసుకొని పనిచేయాలని సూచించారు. భద్రతా చర్యల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించే రాదని అన్నారు. ప్రతి వినియోగదారుడి పైన ప్రత్యేక దృష్టి సాధించాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న సీఎండీలతో సచివాలయం నుంచి డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. వరదల మూలంగా విద్యుత్ సంస్థకు భారీ నష్టం ఏర్పడింది, నష్టం అంచనాలను స్పష్టంగా నమోదు చేసి వేగంగా నివేదిక రూపొందించాలని ఆదేశించారు. సమావేశంలో ఇంధన శాఖ సీఎం డి రోనాల్డ్ రోస్, జే ఎం డి శ్రీనివాస్, ఓఎస్ డీ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సెల్యూట్ సుభాన్ భాయ్...

(మొదటి పేజీ తరువాయి..)

ఎన్ డీ అర్ ఎఫ్ సిబ్బంది, హెలికాప్టర్లు, మంత్రులు చేయని పనిని సామాన్యుడివి ఒక జేసీబీ డ్రైవర్ వి నువ్ ఒక్కడివే చేశావు.. విపత్తు లో ప్రాణాలను పణంగా పెట్టి ఒక్కడివే వెళ్ళి తొమ్మిది మందిని కాపాడావు నిజంగా నువ్వే నిజమైన హీరో.. నీలాంటి మనుషులు సమాజానికి చాలా అవసరం..
ఖమ్మం ప్రజలు నిన్ను ఎప్పటికి మర్చిపోరు..
పోతే ఒక్కడిని పోతా వస్తే వాళ్ళతో పదిమందిమి వస్తాం అంటూ నువ్ అన్నటువంటి మాటలు అందరికీ స్ఫూర్తి..
చిమ్మ చీకట్లో కబళించే ఆ పెను వరద ముప్పులో పడి వెళ్ళి ఆ 9 మంది ప్రాణాలకు దిక్కూచి అయ్యావ్..
వారి కుటుంబాలకు దేవుడివయ్యావ్..
ప్రజలందరికీ ఆదర్శమయ్యావ్..
నువ్ నిజమైన హరో..

# దాతృత్వం చాటుకున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

- **వరద బాధితుల కోసం నెల వేతనం విరాళం...**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. ఎంపీ రవిచంద్ర సోమ,మంగళవారాలు రెండు రోజులు ఖమ్మం మున్నేరు వరద



బాధితులకు కొండంత అండగా నిలిచిన విషయం తెలిసిందే. వరద ముంపునకు గురై తీవ్రంగా నష్టపోయిన, పుట్టెడు దుఃఖంతో ఉన్న వారిని ఆదుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆదేశానుసారం తన ఒక నెల జీతాన్ని విరాళంగా ఇస్తున్నట్లు ఎంపీ వద్దిరాజు తెలిపారు.

# వరద బాధితులకు శ్రేయాస్ మీడియా గ్రూప్ అన్నదానకార్యక్రమం



**వనం నాగయ్య, కెరటం న్యూస్:** అకాల వర్షంతో భారీ వరదలు ఉగ్రరూపం దాల్చి ఖమ్మం ను అతలాకుతలం చేసింది. ఈ విపత్కర పరిస్థితుల్లో సామాన్య జనజీవనం స్తంభించి దిక్కుతోచని స్థితిలో నడిరోడ్డు పైకి వచ్చింది. అకస్మాత్తుగా వరదలు రావడంతో ఖమ్మం నగరంలోని పలు ప్రాంతాలు, కాలనీలో నీట మునిగి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రముఖ మూవీ ప్రమోషన్ ఏజెన్సీ శ్రేయాస్ మీడియా శ్రేయాస్ ఇంపాక్ట్ ఫౌండేషన్ ద్వారా వరద బాధితులకు స్థానిక ధంసలాపురం కొత్త కాలనీలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కల్లూరు మండలం ఎర్ర బోయినపల్లికి చెందిన గండ్ర శ్రీనివాస్ ప్రముఖ నిర్మాతగా, శ్రేయాస్ మీడియా అధినేతగా శ్రేయస్ ఇంపాక్ట్ ఫౌండేషన్ ను స్థాపించి గత కొంతకాలంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గతంలో ఉమ్మడి వరంగల్



జిల్లా మోరంచపల్లిలో వరద బీభత్సవానికి ఆ గ్రామంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనగా ఆయన శ్రేయస్ ఇంపాక్ట్ ఫౌండేషన్ ద్వారా అక్కడ ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. అదేవిధంగా ఇటీవల కేరళ రాష్ట్రం వయనాడ్ వరదల విపత్తులో శ్రేయాస్ ఇంపాక్ట్ ఫౌండేషన్ ద్వారా ఆపన్న హస్తము అందించారు. తన సొంత జిల్లా ఖమ్మం జిల్లా కావడంతో ఇక్కడ వరద బాధితులకు అన్నదాన కార్యక్రమం తో పాటు త్వరలో బాధితులను ఆదుకునేందుకు మరికొన్ని స్వచ్ఛందంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. బుధవారం స్థానిక ధంసలాపురం కొత్త కాలనీలో శ్రేయాస్ మీడియా ప్రతినిధులు నల్లి శ్యాంప్రసాద్, శారద లు కాలనీలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వరద బాధితులు మాట్లాడుతూ.. వరద విపత్తుకు సర్వం కోల్పోయామని వరద బాధితుల కోసం శ్రేయస్ మీడియా అన్నదాన కార్యక్రమం నిర్వహించటం అభినందనీయమని, స్వచ్ఛందంగా సేవ చేస్తున్న నిర్వాహకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లి సాత్విక్, నల్లి స్నేహిత్, నల్లి శాంత కుమారి, బండారు రామకృష్ణ, వాజిద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

- **రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల**
- **గిరిజన గ్రామం తోగ్గూడెం లో కొత్వాల విస్తృత పర్యటన**

**వనం నాగయ్య, కెరటం న్యూస్:** ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన పంటలు కొట్టుకుని పోయి రైతులు తీవ్రంగా నష్ట పోయారనీ, అధికారులు నష్టానికి అంచనాలు తయారు చేసి, ప్రభుత్వానికి పంపేలా చర్యలు తీసుకోవాలనీ డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండల పరిధిలోని గిరిజన గ్రామమైన తోగ్గూడెం లో బుధవారం కొత్వాల విస్తృతంగా పర్యటించారు. రైతుల పొలాల్లో తిరిగి నష్టపోయిన పంటలను పరిశీలించారు. వరద పట్టిన వరి, మిర్చి, పత్తి పంటలను చూసారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ వర్ష భీభత్సం వలన, పంటలు, పశువులు, గృహాలు దెబ్బ తిన్నాయనీ, జన జీవనం అతలాకూతలమైందన్నారు. వ్యవసాయ శాఖా, రెవిన్యూ అధికారులు రైతుల, ప్రజల ఆస్తి నష్టాలను సర్వే చేసి,



ప్రభుత్వానికి నివేదిక పంపాలన్నారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి, వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కీసర రామ్మూర్తి, భూక్యా గిరి ప్రసాద్, ఎస్ వీ ఆర్ కే ఆచార్యులు, కాపర్తి వెంకటా చారి, గంధం నరసింహరావు, అజ్మీరా రమేష్, బానోత్ బాలాజీ, గంధం సతీష్, బండి ఉదయ్ కుమార్, కామాచారి, మడియం పొట్టెయ్య, సోయం పెద్ద విజయ్, సోయం మారెప్ప, సోడే పోతప్ప, సోయం రాజేష్, కొమరం ప్రకాష్, కొమరం వీరాస్వామి, పద్దం రాజ్ కుమార్, కేలోత్ వీరు, గుగులోత్ కృష్ణ, భూక్యా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు బాసటగా సిపిఐ

### రామన్నపేట కాలనీలో భోజన వితరణ



**వనం నాగయ్య, కెరటం న్యూస్ :** మున్నేరు బాధితులకు సిపిఐ జిల్లా సమితి బాసటగా నిలుస్తుంది. వరద వచ్చిన నాటి నుంచి బాధిత కుటుంబాలను పరామర్శిస్తూ మనో ధైర్యం కల్పిస్తూ వీలైనంత మేర సహాయం చేస్తూ ముందుకు సాగుతున్నారు. తొలి రోజే వరద బాధితులకు మంచినీళ్ళ, అరటిపండ్లు అందించి తాత్కాలిక ఉపశమనం కలిగించారు. మరుసటి రోజు పెద్ద ఎత్తున ఆహార పొట్లాలు అందించిన సిపిఐ కార్యకర్తలు బుధవారం రూరల్ మండలం రామన్నపేట కాలనీలో వందలాది మంది బాధితులకు ఆహారాన్ని అందించారు. సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ విశాల హృదయంతో బాధితులను అదుకునేందుకు దాతలు ముందుకు రావాలన్నారు. ఏనాడు లేనివిధంగా ఒక విపత్తు సంభవించిందని వేలాది మంది నిరాశ్రయులయ్యారన్నారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు వీలైనంత త్వరగా ఉపశమన చర్యలు చేపట్టాలని, సహాయ చర్యలను వేగిర పర్చాలన్నారు. ముంపు ప్రాంతాలలో తాగునీరు, విద్యుత్తు పునరుద్ధరించడంతో పాటు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని హేమంతరావు కోరారు. అంతకు ముందు త్రీటౌన్ ప్రాంతంలో సిపిఐ ఏరియా కార్యదర్శి నూనె శశిధర్ ఆధ్వర్యంలో నిరాశ్రయులైన పేదలకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు బోజడ్ల సూర్యం, పోటు పూర్ణచంద్రరావు, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు మదుపల్లి లక్ష్మణ్, ఇటికాల రామకృష్ణ, శ్రావణ్, శివ, స్థానిక సిపిఐ నాయకులు పీట్ల కృష్ణమూర్తి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దాడి అనాగరికం..

**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం జిల్లా మున్నేరు పరివాహక ప్రాంతంలో మంగళవారం టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల బృందం సహాయక చర్యలు వరద బాధితులను పరామర్శించడానికి వచ్చిన వారిపై అధికార పార్టీకి చెందిన కొందరు దుండగులు దాడి చేయడం రాళ్లు విసరడం సరైన చర్య కాదని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య బుధవారం తెలిపారు మండల పరిధిలో రచ్చగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో సాయం చేయటానికి పరామర్శించడానికి వచ్చిన ప్రజాప్రతినిధులపై దాడి ఘటనలు సరికాదని, అధికారం ఎవరికి శాశ్వతం కాదని చరిత్ర చెబుతుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఇలాంటి పద్ధతుల్ని అనాగరిక చర్యల్ని టిఆర్ఎస్ పార్టీ చింతకాని మండల కమిటీ ఖండిస్తున్నామని తెలిపారు . పార్టీలకతీతంగా వరద బాధితుల కోసం సహాయం చేయడానికి వచ్చిన వారిపై దాడి చేయడం సమంజసం కాదని టిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ దాడికి ఖండన తెలియజేస్తున్నామని అన్నారు . ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ సభ్యులు ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు రూ. ఐదు లక్షల చొప్పున చెక్కు అందజేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**వనం నాగయ్య, కెరటం న్యూస్:** భారీ వర్షాలతో పోటెత్తిన వరదల్లో కొట్టుకునిపోయి మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన ఐదు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాను తెలంగాణ రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి బుధవారం అందజేశారు. కూసుమంచి మండలం నాయకన్ గూడెంలో వరదల్లో మృతిచెందిన షేక్ యాకుబ్, సైదాబీ దంపతుల కుటుంబాన్ని



పరామర్శించి ఐదు లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా చెక్కులను వారి కుమారులు ఎస్. కె. యూసుబ్, ఎస్. కె. షరీఫ్ లకు అందజేశారు. మృతుల కుటుంబం కోరిక మేరకు కూసుమంచిలో ఇంటి స్థలం కేటాయిస్తామని మంత్రి తెలిపారు. ప్రభుత్వం మృతుల కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, కూసుమంచి మండల తహసీల్దార్ సురేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే రోడ్లను మరమ్మత్తులు చేయాలి



- **బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య**

**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి :** మండల వ్యాప్తంగా గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు కోతకు గురైన రోడ్లను వెంటనే అధికారులు మరమ్మత్తులు నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంటయ్య డిమాండ్ చేశారు మండల పరిధిలోని పలు గ్రామాల్లో కోతకు గురైన రోడ్లను మండల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కమిటీ సభ్యులు కలిసి పలు గ్రామాల్లో కోతకు గురైన రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రైతులకు, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా యుద్ధ ప్రాతిపదికన వెంటనే కోతకు గురైన రోడ్లను మరమ్మత్తులు నిర్వహించి రహదారులను పునరుద్ధరింపజేసి రైతులకు ప్రయాణికులకు వీలుగా కల్పించాలని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం స్పందించి తక్షణమే సంబంధిత పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి అధికారులను ఆదేశిస్తూ రోడ్లను మరమ్మత్తు నిర్వహించాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ సభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు ముఖ్య కార్యకర్తలు గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన

- **నాయకన్ గూడెంలో యాకుబ్ కుటుంబానికి పరామర్శ**



**వనం నాగయ్య, కెరటం న్యూస్:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలో మంగళవారం పర్యటించారు. భారీ వర్షాలకు అతలాకుతలమైన గ్రామాలను సందర్శించారు. కూసుమంచి మండలంలో నాయకన్ గూడెం, నర్సింహుల గూడెం, పెరిక సింగారం, కూసుమంచి గ్రామాలను, నేలకొండపల్లి మండలంలో బుద్దారం, కట్టుకాచారం గ్రామాలను, ఖమ్మం రూరల్ మండలంలో జలగంనగర్, కరుణగిరి పరిసరా ప్రాంతాలను సందర్శించారు. వరద బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాయకన్ గూడెంలో వరదల్లో కొట్టుకుని పోయిన యాకుబ్ కుటంబాన్ని పరామర్శించారు. అతని భార్య ఆచూకీని వీలైనంత త్వరగా గుర్తించాలని అధికారులను కోరారు. నేలకొండపల్లి బుద్దారంలో వర్షాలకు కొట్టుకుని పోయిన బ్రిడ్జి, రోడ్డు పనులను వీలైనంత త్వరగా మరమ్మత్తులు చేయించాలని ఫోన్ ద్వారా కోరారు. కట్టుకాచారంలో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని విద్యుత్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ముఖ్య కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల సమీక్ష సమావేశం



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం :** దుమ్ముగూడెం సమస్యలపై తీసుకోవాల్సిన చర్లపై మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వరుదు గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో గ్రామపంచాయతీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించడంపై. ఇటీవ మండలంలో ఎడతెరిపిలేని వర్షాలు కుదుస్తుండగా మరోపక్క గోదావరి వరద పెరుగుతుండగా తీసుకోవాల్సిన చర్యలు చేపట్టవలసిన ఏర్పాటులపై సమీక్షించడంతోపాటు. గ్రామాలలో చేపట్టవలసిన పారిశుధ్య కార్యక్రమాల గురించి అధికారులు చర్చించారు. ఈ కార్యక్రమంలో దు మొగుడు తహసీల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీవో ఈదయ్య , మండల పంచాయతీ అధికారి, ఎస్ ఐ గణేష్, నీటిపారుదల శాఖ ఏఈ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వరదబాధితులకు అండగా... బీజేపీ నేత తాండ్ర

- **వరద ముంపు ప్రాంతాల్లో భోజనాలు దుప్పట్లు పంపిణీ**





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఖమ్మంలో మున్నేరు నది ఉగ్రరూపం దాల్చింది... విని ఎరుగని రీతిలో మున్నేరు వరదలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాయి. పరివాహక ప్రాంతాల ప్రజలకు కన్నీరు మిగిల్చింది. వరద ప్రభావంతో ప్రజలు ఇప్పటికీ విలవిలలాడుతున్నారు. ఎన్నడూ లేని విధంగా విరుచుకుపడిన వరదకు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని సురక్షిత ప్రాంతాలకు వెళ్లారు. మున్నేరు వరదకు ఇండ్లు పూర్తిగా మునిగిపోయి సర్వస్వం కోల్పోయారు పూర్తిగా రూపురేఖలు మారిన ఇళ్లను చూసి కన్నీరుమున్నీరవుతున్నారు. మున్నేరు పరివాహక ప్రాంతంలోఉన్న పద్మావతి నగర్, వెంకటేశ్వరకాలనీ, బొక్కల గడ్డ, మోతీనగర్, సారథినగర్, రంగనాయకుల గుట్ట, ప్రకాశ్ నగర్, కరుణగిరి ధ్వంసలాపురం తదితర ప్రాంతాల్లో నివాసాలు మునిగి పోయాయి. ఎన్నడూ లేనంతగా సుమారు 36 అడుగుల మేర వరద ప్రవహించింది.మున్నేరు శాంతించి వరద తగ్గుముఖం పట్టడంతో తిరిగి తమ ఇళ్లకు చేరుకున్న స్థానికులు జరిగిన నష్టాన్నిచూసి కన్నీరుమున్నీరవుతున్నారు. పలు కాలనీల్లో నివాసాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. కొన్ని గృహాలు ఆనవాళ్లు కోల్పోయాయి. పూర్తిగా ధ్వంసం అయ్యాయి. వరదతో పాటు చెత్త.. బురద భారీగా మేట వేసింది. రాత్రి పడుకునే సమయంలో చాలా వరదలు వచ్చాయి. ఎంతో కష్టపడి వాయిదాల పద్ధతిలో కొనుకున్న రిఫ్రిజిరేటర్లు, కూలర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు, మంచాలు, బంగారం కూడా నీటిలో కొట్టుకుపోయాయి. గత రెండు రోజుల నుంచి బిజెపి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు గారు జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ గారితో కలిసి ముంపు ప్రాంతాల్లో పర్యటించి గుడ్ లైఫ్ ఫౌండేషన్, జీవీ మాల్ సహకారంతో బాధితులకు భోజనాన్ని అందించారు. అంతేకాకుండా దుప్పట్లు దుస్తులు పంపిణీ చేసి మనవతా దృక్పథాన్ని చాటారు. ఆపద సమయంలో బాధితులకు భరోసాగా నేనున్నానంటూ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ముంపు ప్రాంతాల్లో పర్యటించి వారికి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సన్నే ఉదయ్ ప్రతాప్, పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, నకిరేకంటి వీరభద్రమ్, కోణాతం లక్ష్మి నారాయణ,సాగర్ రుద్రప్రదీప్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# విపత్తులో బాధితులను ఆదుకోవడం ఉద్యోగుల భాద్యత



**వనం నాగయ్య, కెరటం న్యూస్ :** టి జె ఈ జె ఏ సి నిర్ణయం భాధ్యతాయుతమైనది... అకాల వర్షాలకు సర్వం కోల్పోయిన నిర్వాసితులకు రాష్ట్ర టి జె ఈ జె ఏ సి ఉద్యోగుల పక్షాన ఒక్కరోజు వేతనాన్ని ముఖ్యమంత్రి సహాయనిదికి అందించాలని నిర్ణయించడం పట్ల జిల్లా టి జి ఈ జె ఏ సి హర్షంవ్యక్తం చేసింది. మంగళవారం టి ఎన్ జి ఓస్ యూనియన్ కార్యాలయంలో (తెలంగాణా భవన్) జె ఏ సి నాయకులు సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం ఆమోధించింది. అనంతరం మాట్లాడుతూ ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారిపక్షన నిలబడతామని, దాన్ని మా భాధ్యతగా భావిస్తామని పేర్కొన్నారు. ఉద్యోగులంటే జీతలకోసం పనిచేవారే కాదని ప్రజల బాధలు, కాష్టల్లో భాగం పంచుకోవడం తమ భాద్యతను గుర్తుచేసిందన్నారు. నిత్యం ప్రజలతో మమేకమైన ఉద్యోగులు వారిని ఆదుకోవడంలో సైతం అండగా ఉంటామని, ముఖ్యంగా అకాల వర్షాలు, వరదల్లో విపత్తులో ఎక్కువగా నష్టపోయింది ఖమ్మం ప్రజలే కావడం విచారకరమన్నారు. ఈ విషయాన్ని గుర్తుంచుకొని రాష్ట్ర టి జి ఈ జె ఏ సి రాష్ట్ర ఉద్యోగుల పక్షాన 130 కోట్ల రూపాయలు ఒక్కరోజు వేతనాన్ని ప్రభుత్వానికి అందజేయడం జె ఏ సి ఉదార స్వాభవాన్ని తెలియజేస్తుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా జె ఏ సి అత్యవసర సమావేశం నిర్వహించి విపత్తు లో నష్టం జరిగిన వారిని ఆదుకోవాలని నిర్ణంచడం గర్వించదగ్గ విషయమన్నారు. మరుసటి రోజు దీనిపై రాష్ట్ర జె ఏ సి నిర్ణంచడం హర్షం వ్యక్తం చేస్తూ, దీన్ని దృష్టిలో ఉంచుకొని సంతోషం వ్యక్తంచేస్తూ రాష్ట్ర జె ఏ సి అధ్యక్షులు మారం జగదీష్ గారికి, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు గారికి, వారి సభ్యులందరికి కృత్ఞతలు తెలిపింది. ఈ సమావేశంలో టీఎన్జీవోస్ యూనియన్ కో కన్వినర్ కొనిదెన శ్రీనివాస్ జెడ్ . ఎస్.జైపాల్ టీజీవోస్ అధ్యక్ష కార్యదర్శులు కస్థాల సత్యనారాయణ మోదుగు వేలాద్రి రాష్ట్ర జేఏసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు నాగిరెడ్డి, జె ఏ సి స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవరకొండ సైదులు యుటిఎఫ్ నాయకులు నాగమల్లేశ్వరరావు నాగేశ్వరరావు పిఆర్టియు తెలంగాణా నాయకులు యలమద్ది వెంకటేశ్వర్లు, టి పి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్, రంగా రావు ఎస్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షులు జి యాదగిరి, మన్సూర్, జూనియర్ లెక్చరర్ సంఘం నాయకులు సతీష్ టి.టి.ఎఫ్ నాయకులు మంగ నాయక్ బాబురావు ఎస్ జి ఎస్ నాయకులు కొప్పు శెట్టి సురేష్, డ్రైవర్ల సంఘ నాయకులు వెంకటేశ్వర్లు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నాయకుడు బిక్కు సెర్ప్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు జంగము లక్ష్మణరావు పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘ నాయకులు మీరా, రాజేష్ సి.పి.ఎస్.ఉద్యోగ సంఘ నాయకులు చెర్ల శ్రీనివాసరావు పి.ఆ ర్.టి. యు తెలంగాణ మట్టా శ్రీనివాస్ టిఎన్జీవోస్ నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్, దుర్గాప్రసాద్ , ఎర్ర రమేష్ , శ్రీధర్ సింగ్, తాళ్లూరి శ్రీకాంత్, రవిచంద్ర పూసపాటి శ్రీను, విజయ్ ,రాజకుమార్, జియావుద్దీన్ పాల్గొన్నారు.

## వరదబాధితులకు కొరిపల్లి చేయూత..



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** మున్నేరు వరద ముంపు ప్రాంతం జలగం నగర్ నాయుడుపేట ఖమ్మం నగరంలో గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు. ముంపునకు గురైన సర్వం కోల్పోయిన కుటుంబాలకు బియ్యం నిత్యవసర సరుకులు వెయ్యి రూపాయల నగదు వారి కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన, ఆదుకున్న, కొరిపల్లి వెంకయ్య, వెంకటమ్మ, వేద సంహిత, మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ కొరిపల్లి శ్రీనివాస్ ఆశా దంపతులు.. భారీ వర్షాల కారణంగా సర్వం కోల్పోయిన కుటుంబాలకు చేయూతనిచ్చేదిశగా మా కేవీవీవీ ట్రస్టు ఎల్లపుడూ ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు నకిరికంటి వెంకట్ వెంకమ్మ సుభద్ర అన్నపూర్ణ ఎల్ అంజయ్య రామకృష్ణ కమలాకర్ వీరభద్ర%శీ% అరుణ చరితలు పాల్గొన్నారు.

## కస్నాతండాలో ఎన్.ఆర్.ఐ. పేరెంట్స్ అసోసియేషన్ వారిచే వరద బాధితులకు సహాయం





**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్:** ఇటీవల కురిసన భారీ వర్షాలకు ఖమ్మం రూరల్ మండలం, కస్నాతండా పూర్తిగా మునిగిపోయింది. ఈ సందర్భంగా అక్కడ వున్న ప్రజలు సర్వస్వం కోల్పోయి దిక్కుతోచని పరిస్థితిలో వున్నారు. పరిస్థితి తెలుసుకొని బుధవారం యన్.ఆర్ఐ పేరెంట్స్ అసోసియేషన్, ఖమ్మం ఆధ్వర్యంలో వరద బాధితులకు కస్నాతండాలో పూర్తిగా ఇండ్లు మునిగి నిరాశ్రయుల్కైన 200 మందికి అసోసియేషన్ తరపున ఒక్కొక్క కుటుంబానికి రెండు చద్దర్లు పంచడం జరిగినది. ఈకార్యక్రమంలో యన్.ఆర్.ఐ. పేరెంట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వై.శ్రీ నివాసరావు, కార్యదర్శి రాయల రవి, కోశాధికారి యస్.నాగేశ్వర్ రావు, కార్యదర్శి కట్టా రాములమ్మ, కార్యవర్గ సభ్యులు ప్రమీలారాణి, బెల్లం రాధాకృష్ణ, జిల్లా జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు వి.మోహన్, కోశాధికారి టి.శివన్నారాయణ, రాష్ట్ర జనవిజ్ఞాన వేదిక నాయకులు అలవాల నాగేశ్వరరావు, టి.వెంకట్రావు, వాసిరెడ్డి వీరభద్రం, నెల్లూరు వీరబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర రైతు సంఘం నాయకులు బోడేపూడి విజ్ఞాన కేంద్రం కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు గారు ప్రారంభించారు. గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం పాల్గొన్నారు.

## ఖమ్మంలో భారీ వర్షాలకు గార్లకు చెందిన బ్యాటరీ వ్యాపారికి భారీ నష్టం...



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల మండల కేంద్రానికి చెందిన బ్యాటరీ వ్యాపారి సోమ శ్రీనివాస్ (వాసు) ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రాంతంలో శ్రీ బాలాజీ ఏజెన్సీ ద్వారా బ్యాటరీ షాప్ వ్యాపారం చేస్తున్నారు, ఇటీవల కురిసిన భారీ వర్షాలతో శ్రీ బాలాజీ ఎంటర్ప్రైజెస్ చెందిన గోదాంలో వర్షపు నీటిని తో మునిగిపోయింది కాగా షాప్ యజమాని సోమ శ్రీనివాసు (వాసు) తన సొంత ఖర్చులతో 8 వేల రూపాయలు ఖర్చుపెట్టి షాప్ లోకి వచ్చిన వర్షపు నీరని ఒక జనరేటర్ మీటర్ ఏర్పాటు చేసి షాపులోకి వచ్చిన వర్షపు నీటిని ఎంతో కష్టపడి బయటికి పంపించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వర్షపు నీరు ప్రమాదంలో షాపులో నిల్వ ఉంచిన 60 లక్షల విలువగల బ్యాటరీలు ఇన్వే వేటర్లు పాడయ్యాయని ఈ ప్రాంతంలో సంబంధిత అధికారులు గానీ రాజకీయ నాయకులు గాని ఎవరో రాలేదని కనీసం తాగడానికి మంచి నీరు కూడా ఎవరు అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు పక్కనే ఉన్న రెండు కిరాణా షాప్ లలోకి కూడా భారీగా నీరు చేరి భారీ నష్టం జరిగిందని సంబంధిత అధికారులు ప్రభుత్వం వారు తమ గోదాంను ఈ ప్రాంతాన్ని సందర్శించి తమకు జరిగిన నష్టానికి పరిహారం ప్రభుత్వం ద్వారా అందించాలని కోరారు,

## కోట్య నాయక్ తండాలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన నోడల్ వైద్య అధికారి డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** గార్ల మండలంలోని కోట్య నాయక్ తండాలో మండల నోడల్ అధికారి డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో వర్షాభావ పరిస్థితుల వల్ల సీజనల్ వ్యాధులు , విష జ్వరాలు , నొప్పులతో బాధపడుతున్న 80 మందికి వైద్య శిబిరం ద్వారా వైద్య సేవలు అందజేశారు ఈ సందర్భంగా డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ మాట్లాడుతు ఈ వర్షాభావ పరిస్థితుల వల్ల జ్వరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ ఆరోగ్య జాగ్రతలు పాటించాలని వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇంటి చుట్టుపక్కల వర్షపు నీరు నిల్వలు లేకుండ శుభ్రంగా ఉంచాలని, కాచి చల్లార్చిన నీటిని, వేడి ఆహార పదార్థాలను మాత్రమే తీసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో గార్ల యం పి డి వో మంగమ్మ, ఎ మం ఓ అజాద్ చంద్రశేఖర్ , హెచ్ మం రామచంద్రు, ఎ ఎస్ ఒ సురేష్, డాక్టర్ అనిత, పంచాయతి సెక్రటరీ రమేష్ , ఎ ఎన్ యం లు జోష్న, ఇంద్రజ, ఆశాలు మీరా, నిరోశా తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా ప్రభుత్వం ఉద్యోగుల సానుకూల ప్రభుత్వం

- **సమస్యలు వినడా నికి, పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నాం**
- **ఉద్యోగ సంఘాల నేతలతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు**





**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఉద్యోగుల పట్ల ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం అత్యంత సానుకూల దృక్పథంతో ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. బుధవారం బాబా సాహెబ్ అంబేద్కర్ సచివాలయంలో ఎస్ టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ సైదులు ప్రత్యేక శ్రద్ధతో తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈజేఏసీ) సభ్యులు ఉప ముఖ్యమంత్రిని కలిసి తమ సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసిన టీజీఈజేఏసీ ఛైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ ఏలూరి శ్రీపివాసన రావు, తెలంగాణ జేఏసీ స్టీరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ సైదులు ఇతర ముఖ్యనాయకులు 39 డిమాండ్లను ఆయన ముందుంచారు. ఉప ముఖ్యమంత్రి ముందుంచిన డిమాండ్లలో ప్రధానంగా పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు. పే రివిజన్ కమిషన్ రిపోర్టును వెంటనే తెప్పించుకుని అమలు, ఉద్యోగులకు 51 శాతం పిట్ మెంట్ ను అమలు చేయాలని కోరారు. ఉద్యోగులకు హెల్త్ కార్డులు జారీ చేయడంతో పాటు, ఉద్యోగులకు సంబంధించిన ఈ కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులను వెంటను క్లియర్ చేయాలని. ఈ కుబేర్ సిస్టమ్ ను రద్దు చేయాలని వారు ఉప ముఖ్యమంత్రిని కోరారు. ఎన్నికల సందర్భంగా బదిలీ చేసిన ఉద్యోగులను తిరిగి వారి పాత స్టేషన్ కు బదిలీ చేయాలని. సీపీఎస్ ను రద్దు చేయాలని. జీఓ 317ను సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఎంప్లాయిస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ను పునరుద్ధరించాలని కోరారు. జేఏసీ నాయకుల డిమాండ్లపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వినతి పత్రంలోని ప్రతి అంశాన్ని చదివి, వారితో చర్చించి, సమస్యల పరిష్కారం కోసం సానుకూలంగా స్పందిస్తూ.. ఇది ప్రజా ప్రభుత్వం, ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వం అని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా ఉంటుందని స్పష్టంగా చెప్పారు. సమస్యల పరిష్కారానికి ఉద్యోగులతో ప్రభుత్వం ఎన్నిసార్లు అయినా చర్చించేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు.

## ముమ్మరంగా టిబిసియుఎస్ సభ్యత్వ నమోదు

- **ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ సీతారామ్**





**వనం నాగయ్య, కెరటం న్యూస్:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముమ్మరంగా టిబిసియుఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని టీబీసీయూఎస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ సీతారామ్, భద్రాద్రి జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ బిసి ఉద్యోగుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం టి బి సి యు ఎస్ సంఘం తరపున రాష్ట్ర కార్యవర్గం ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గా వంగర సీతారామ్ ని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ గా గజ్జెల్లి శ్రీనివాస్ ని నియమించారు. బుధవారం నుండి టీబీసీయు ఎస్ తరపున ఉద్యోగ మిత్రులకు సోదరీ సోదరులకు సంఘం తరపున తెలియజేయునది సభ్యత్వ నమోదు కార్యక్రమము బుధవారం ప్రారంభించినామని తెలుపుటకు మిక్కిలి సంతోషం వ్యక్తపరుస్తున్నాము. కావున బిసి ఉద్యోగస్తులు అన్ని శాఖల నుండి సభ్యత్వం నమోదు చేసుకోగలరని మరియు బిసి ఉద్యోగ సంఘాన్ని బలోపేతం చేయగలరని రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్, భద్రాద్రి జిల్లా కన్వీనర్ తెలిపారు. పూర్తి వివరాలకు వంగర సీతారాం ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ 9949954 86, గజ్జెల్లి శ్రీనివాస్ భద్రాద్రి జిల్లా కన్వీనర్ 7799331010 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని వారు కోరారు.

## మిత్ర ఫౌండేషన్ చొరవ వరదబాధితులకు రూ.10లక్షల విరాళం




**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి:** సేవా కార్యక్రమాల్లో ముందు ఒడే మిత్ర ఫౌండేషన్... తాజాగా వరదబాధితులకు అండగా నిలిచింది. విపత్తు సహాయంలో మిత్ర ఫౌండేషన్ పాత్ర ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంది. మానవ సేవే మాధవ అనే సూక్తిని పుణికి పుచ్చుకున్న ఖమ్మం మిత్ర ఫౌండేషన్, మిత్రా మిత్ర బృందం గతంలో మిత్ర ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు మిత్ర ఫౌండేషన్, మిత్ర మిత్ర బృందం అనేక సంవత్స రాలుగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు సహాయం అందిస్తోంది. గతంలో భద్రాచలం వరద భాధితుల సహాయార్థం 11 లక్షల రూపాయల విరాళాన్ని అందజే యడం జరిగినది. అలాగే కరోనా మహమ్మారి సమయంలో, మరియు అనేక విపత్తుల సమయం లోనూ ఈ సంస్థలు తమ సేవలను నిరంతరాయ ంగా అందించాయి. వ్యాపారాలు, ఉద్యోగాలు కొనసాగిస్తూనే ఈ కష్టకాలంలో ప్రజలకు భరోసా ఇస్తున్నారు. **రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు**

రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి, ఇంకా ఎక్కువ మంది బాధితులను ఆదుకునేందుకు మిత్ర ఫౌండేషన్ కట్టుబడి ఉందని ఛైర్మన్ కురువెళ్ల ప్రవీణ్ కుమార్ తెలిపారు. తమ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగించడానికి స్థానిక ప్రజలు నుంచి అందుతున్న మద్దతు ఎంతో ప్రశంసనీయం అన్నారు. భవిష్యత్తులో మరింత సమర్థవంతమైన సేవలను అందించేందుకు ప్రయత్నిస్తున్నామని ప్రత్యేకించి విద్య, వైద్య మరియు పర్యావరణ పరిరక్షణ వంటి కీలక రంగాల్లో మిత్ర ఫౌండేషన్ సేవలు చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మిత్ర ఫౌండేషన్ సభ్యులు చారుగుండ్ల రవి కుమార్, పాలవరపు శ్రీనివాస్, చెరుకూరి యుగేందర్, మహంకాళి నగేష్, రంగా శ్రీనివాస రావు, మైలవరపు సతీష్, ఆత్మకూరి రామారావు,గోళ్ల అవినాష్, కార్పొరేటర్ మాటేటి నాగేశ్వరరావు, చొక్కవరపు నవీన్ కుమార్ పాల్గొన్నారు.